పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- డీపీవో వెంకటేశ్వర్లు

భూత్పూర్, ఫిబ్రవరి 8 : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని డీపీవో వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, పారిశుధ్య కార్యక్రమాలపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ పరిసరాలను శ్రమదానంతో శుభ్రం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని వేసవిలో మొక్కలకు నీరు అందించి కాపాడుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకరించాలని కోరారు.

ఊట్కూర్: పగిడిమర్రిలో శ్రమదానం చేస్తున్న గ్రామస్తులు

భూత్పూరు: శేరిపల్లి పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వర్లు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 8 : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధులకు దూరంగా ఉంటారని మండల పరిషత్ సూపరింటెండెంట్ కొండన్న అన్నారు. గురువారం పగిడిమర్రిలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి శ్రమదానం నిర్వహించారు. రోడ్లపై చెత్తను ఊడ్చి డంపింగ్‌యార్డుకు తరలించారు. హరితహారం కార్యక్రమం ద్వారా రోడ్డు పక్కన నాటిన మొక్కలకు నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షహనాజ్‌బేగం, పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలు..

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 8 : మండలంలోని సింగారం, జాజాపూర్, అప్పక్‌పల్లి, కోటకొండ, కొల్లంపల్లితోపాటు తదితర గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారు. పనులను ప్రత్యేకాధికారులు పర్యవేక్షించారు.

కోయిలకొండలో..

కోయిలకొండ, ఫిబ్రవరి 8 : పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసీల్దార్ భరత్ గౌడ్, ఎంపీడీవో జయరాం సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మురుగు నిల్వ ఉండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి పైపులైన్ లీకేజీలు గుర్తించి సరిచేయాలన్నారు. అనంతరం గృహజ్యోతిపై అవగాహన కల్పించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

రాజాపూర్, ఫిబ్రవరి 8 : ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రంగారెడ్డిగూడలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. అలాగే కృష్ణా పరివాహక ప్రాంతంలోని నీటి హక్కులను ఎట్టి పరిస్థితుల్లో కేంద్రానికి అప్పగించబోమని వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, మేఘారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

సిబ్బందితో మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ మయాంక్ మిట్టల్

మరికల్, ఫిబ్రవరి 8 : ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులందరికీ అందించాలని నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న పారిశుధ్య వారోత్సవాల్లో అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాణాప్రతాప్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో పావని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

సర్పంచుల సేవలు మరువలేనివి

- అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి


మాజీస ర్పంచులనుస న్మానిస్తున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 8 : ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచులు, ఉపసర్పంచుల సేవలు మరువలేనివని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి కొనియాడారు. అడ్డాకుల మండలంలోని మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులను గురువారం పెద్దమునగల్‌చేడ్ గ్రామంలో జెడ్పీటీసీ నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచులు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పిలుపునకు స్పందిస్తూ గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎన్ని కష్టనష్టాలు ఉన్నా లక్ష్య సాధనలో ముందుకు దూసుకెళ్లిన ప్రతి సర్పంచ్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయన్నగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మహమూద్, రైతు బంధుసమితి మాజీ మండల అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి యోగా, ధ్యానం అవసరం

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 8 : యోగా, ధ్యానంతో ఆరోగ్యంగా ఉండవచ్చని విశ్వమానవత సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాస చౌదరి అన్నారు. గురువారం పట్టణంలోని సిటిజన్‌క్లబ్ ఆవరణలో పతంజలి యోగా సమితి, విశ్వమానవత సంస్థ ఆధ్వర్యంలో హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగులు భయాందోళనలకు గురికాకుండా దినచర్య, ఆహార అలవాట్లు మార్చుకోవడంతోపాటు చిరుధాన్యాలు, పండ్లు తీసుకోవాలన్నారు. పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ప్రతి రోజూ ఉదయం 6నుంచి 7గంటల వరకు ఉచిత యోగా శిక్షణ అందిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో జ్యోతి, సిటిజన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు సురేశ్ కుమార్, విశ్వమానవత సంస్థ కో-ఆర్డినేటర్ వెంకటేశ్, డాక్టర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కులను కాపాడాలి

ధన్వాడ, ఫిబ్రవరి 8 : బాలికల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బేటీ పడావో-బేటీ బచావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శెట్టిరమేశ్ మట్లాడుతూ కలెక్టర్ సూచనలతో బాలిక మండలి గ్రూప్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రూప్‌లో 30మంది బాలికలు ఉంటారని, వీరికి టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సాధికారిక బృందం నరసింహ, స్వప్న, ఉపాధ్యాయులు సంధ్యారాణి, శ్రీదేవి, పారిజాత, నెల్సన్, బాలరాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319433-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కోయిల్‌సాగర్‌లో చేపల పెంపకానికి కృషి

- రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గోపి

దేవరకద్ర, ఫిబ్రవరి 8 : జిల్లాలోని మధ్య తరహా ప్రాజెక్టు అయిన కోయిల్‌సాగర్‌లో చేపల పెంపకానికి కృషి చేస్తామని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గోపి అన్నారు. గురువారం కోయిల్‌సాగర్ ప్రాజెక్టును సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టులో కేజీ కల్చర్ ద్వారా చేపలు పెంచేందుకు వసతులు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేజీ కల్చర్ ద్వారా చేపల పెంపకం కోసం ప్రాజెక్టులో 15 టీఎంసీల నీటి సామర్థ్యం అవసరం ఉంటుందని, కానీ కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కేవలం 2 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగి ఉండడంతో కేజీ కల్చర్ ద్వారా చేపల పెంపకం సాధ్యం కాదన్నారు. ముందుగా ప్రాజెక్టు వద్ద మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయడంతోపాటు మత్స్యకారుల సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ ప్రతాప్‌సింగ్, తాసీల్దార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఇండ్ల స్థలాల ఆక్రమణపై విచారణ

మాగనూరు, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలో ప్రభుత్వ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పేదల కోసం సర్వేనెంబర్ 168, 169, 170, 171, 166/2లో 9ఎకరాల 36గుంటల్లో 1988 సంవత్సరంలో ప్రభుత్వం 207 ప్లాట్లు చేసి నిరు పేదల కుటుంబాలకు కేటాయించింది. ఇందులో 17మంది ప్లాట్లు ఎవరూ తీసుకోకపోగా, అలాగే ఉండిపోయాయి. దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు 17ప్లాట్లను కబ్జా చేసుకొని 30 ప్లాట్లుగా మార్చి విక్రయించారు. ఈ విషయమై మాజీ సర్పంచ్ పులావతి తనయుడు వాకిటి శ్రీను గత కొన్ని నెలల కిందట కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ శ్రీహర్ష విచారణకు ఎంపీవో జైపాల్‌రెడ్డిని ఆదేశించారు. దీంతో గురువారం విచారణ చేశారు. నామమాత్రంగా విచారణ చేసి వెళ్లారని గ్రామస్తులు చెబుతున్నారు. కలెక్టర్ స్పందించి కబ్జాకు గురైన ప్లాట్లను అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మోహన్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 8 : గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి నిర్వహిస్తున్న పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడా రు. ఈనెల 11న ఉదయం 11గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా సమన్వయ అధికారి వాణిశ్రీ, చీఫ్ సూపరింటెండెంట్లు ఉన్నారు.

నారాయణపేట సీఐగా భగవంత్‌రెడ్డి

నారాయణపేట, ఫిబ్రవరి 8 : నారాయణపేట సీఐగా భగవంత్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఎస్‌బీ సీఐగా విధులు నిర్వర్తించిన ఈయన బదిలీపై నారాయణపేటకు వచ్చారు. ఇక్కడ సీఐగా పనిచేసిన రవిబాబు ఐజీపీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కోస్గి సీఐ బాధ్యతల స్వీకరణ

కోస్గి, ఫిబ్రవరి 8 : కోస్గి సీఐగా సోమనర్సయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి బదిలీపై కోస్గికి వచ్చా రు. అనంతరం ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మిడ్జిల్ ఎస్సైగా ఆనంద్

మిడ్జిల్, ఫిబ్రవరి 8 : మిడ్జిల్ ఎస్సైగా ఆనంద్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గద్వాల్ జిల్లా రూరల్ ఎస్సైగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు భూత్పూర్‌కు బదిలీ అయ్యారు.

గొర్రెలు పంపిణీ చేయాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 8 : యాదవులు అన్నిరంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య అన్నారు. గురువారం పట్టణంలో అఖిల భారత యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. గొర్రెల పంపిణీ కోసం అప్పులు చేసి డీడీలు కట్టారని, ప్రభుత్వం వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, కార్యదర్శి రవికుమార్ యాదవ్, జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్, కో కన్వీనర్ గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో విజేతగా నిలవాలి

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 8 : రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నీలో జిల్లా జట్టు విజేతగా నిలవాలని మాడ్రన్ స్కూల్ ప్రిన్సిపాల్ దత్తు రవి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో శుక్రవారం నుంచి నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో టోర్నీలో పాల్గొనే జిల్లా మహిళా, పురుషుల జట్లు గురువారం తరలివెళ్లాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులకు కోదవలేదని, ఎంతో మంది రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నారని గుర్తుచేశారు. టోర్నీలో జట్టు క్రీడాకారులు ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖోఖో సంఘం కార్యదర్శి విలియమ్స్, కార్యనిర్వాహక కార్యదర్శి బాలరాజు, కోచ్, మేనేజర్లు కృష్ణవేణి, చక్రవర్తి, వెంకటేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోస్గి, ఫిబ్రవరి 8 : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు గుండుమల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థిని లావణ్య ఎంపికైంది. ఈనెల 3వ తేదీన నారాయణపేటలో నిర్వహించిన 100 మీటర్ల రన్నింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రాకేశ్ తెలిపారు. ఈనెల 10న ఖమ్మం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని హెచ్ఎం భానుప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

పారదర్శకంగా లబ్ధిదారుల గుర్తింపు

ఊట్కూర్, ఫిబ్రవరి 8 : ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీల్లో భాగంగా లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేశ్‌కుమార్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందించేందుకు గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.

పేరు, ఆధార్, మొబైల్ నెంబర్ మిస్ మ్యాచింగ్‌ను లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి సరిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రిజ్వాన, జయదేవి, వెంకటేశ్వరమ్మ, పుష్ప, రమాదేవి పాల్గొన్నారు.

వివరాల సేకరణ..

కృష్ణ, ఫిబ్రవరి 8 : మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకు వంటగ్యాస్ కోసం అర్హులను అంగన్‌వాడీ టీచర్లు గుర్తిస్తున్నా రు. గురువారం ఇంటింటికీ తిరిగి యాప్ లో వివరాలు నమోదు చేశారు.

దరఖాస్తుల పరిశీలన..

మక్తల్ టౌన్ ఫిబ్రవరి 8 : ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు ఎంపీటీవో సద్గుణ తెలిపారు. గురువారం మండలంలోని కాచ్‌వార్, టేకులపల్లి గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించామన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు.

మోదీ పాలనలోనే దేశం సుభిక్షం

నవాబ్‌పేట, ఫిబ్రవరి 8 : ప్రధాని నరేంద్ర మోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా ఉందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని యన్మన్‌గండ్లలో ఆయన పర్యటించారు. వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మోదీ పాలనలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో స్కాంలతో అయోమయంగా మార్చిందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీను, రమేశ్, ప్రాణేశ్, సురేశ్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం

నారాయణపేట, ఫిబ్రవరి 8 : జిల్లాలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సాయినాథ్ గతేడాది అనారోగ్యంతో మృతి చెందాడు. జిల్లా పరిధిలో పనిచేస్తున్న హోంగార్డులు తమ సొంత డబ్బులు రూ.1,00,900 సేకరించి గురువారం అదనపు ఎస్పీ నాగేంద్రుడి చేతుల మీదుగా సాయినాథ్ భార్య కవిత, పిల్లలు దీపిక, నానిలకు అందజేశారు. తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించి అండగా నిలిచిన హోంగార్డులను అదనపు ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్‌బాబు, హోంగార్డులు లయక్, శ్రీనివాసులు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు ఆర్థికసాయం

మరికల్, ఫిబ్రవరి 8 : మండలంలోని రాకొండలో ఆరు నెలల కిందట చిరుతదాడిలో శివారెడ్డి అనే రైతుకు చెందిన దూడపై దాడి చేసి చంపింది. అటవీశాఖ అధికారులు పంచనామా నిర్వహించి ఉన్నతాధికారులకు వివరాలు తెలిపారు. దీంతో శివారెడ్డికి రూ.15వేల ఆర్థిక సాయం మంజూరు చేశారు.

పెంచిన వేతనం వర్తింపజేయాలి

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 8 : మున్సిపల్ కార్మికులకు పెంచిన రూ.వెయ్యి వేతనాన్ని అన్ని కేటగిరి కార్మికులకు వర్తింపజేయాలని కార్మికులు గురువారం మున్సిపల్ మేనేజర్ నరేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు రూ.వెయ్యి పెంచుతూ కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మున్సిపల్‌లో పనిచేస్తున్న వాటర్‌మెన్, ఎలక్ట్రిషియన్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.వెయ్యి వేతనం పెంచాలని పేర్కొన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటం చేస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, విజయ్‌కుమార్, కృష్ణ, వెంకటయ్య, యాదయ్య, చంద్రమౌళి, విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 8 : విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం జడ్చర్ల విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయంలో కార్మికులు వినతిపత్రం అందజేశారు. పీసీ రేట్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు 30 రోజుల పని దినాలు కల్పించాలని పేర్కొన్నారు.

సమ్మె కరపత్రాలు విడుదల

భూత్పూర్, ఫిబ్రవరి 8 : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను గురువారం ఏఐటీయూసీ నాయకులు మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో విడుదల చేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

ఊట్కూర్, ఫిబ్రవరి 8 : మండలంలోని చిన్నపొర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయంపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యాశాఖ మంత్రిగా అశ్విని, కలెక్టర్‌గా విజయ్, ఎమ్మెల్యేగా భార్గవి, హెచ్ఎంగా రామలింగమ్మ, డీఈవోగా అలేఖ్య వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ఫిబ్రవరి 8 : బెస్ట్ అవేలబుల్ స్కూల్ పథకంలో(రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్) భాగంగా 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తమ పాఠశాలల ఎంపిక కోసం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 28వ తేదీలోగా జిల్లా కార్యాలయంలో సమర్పించాలన్నారు.

11న గురుకుల ప్రవేశ పరీక్ష

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 8 : 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఈనెల 11న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ జిల్లా సమన్వయ కర్త దేవసేన గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలోని మరికల్, ఊట్కూర్, సింగారం చౌరస్తా, కొండాపూర్, నారాయణపేటలోని గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు 2,740 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

11న కబడ్డీ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 8 : సూర్యపేట జిల్లాలో ఈనెల 16నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో పాల్గొనే జిల్లా బాలబాలికల జట్ల ఎంపికలను ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు కబడ్డీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శాంతికుమార్, కురుమూర్తిగౌడ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8:30గంటలకు స్టేడియం మైదానంలో ఎంపికలు ఉంటాయని, ఆధార్‌కార్డుతో హాజరుకావాలని సూచించారు. బాలబాలికల విభాగంలో 55 కేజీలలోపు బరువు ఉండి, 20-03-2008 తర్వాత పుట్టిన వారు అర్హులని పేర్కొన్నారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ

ఊట్కూర్, ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను గురువారం డీఎస్‌సీడీవో కన్యాకుమారి సందర్శించారు. విద్యార్థులకు తయారు చేసిన భోజనాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్‌రెడ్డి, సిబ్బంది రాము, రాజేశ్వరి పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

మిడ్జిల్, ఫిబ్రవరి 8 : రక్షణ కల్పించాలని ప్రేమజంట గురువారం మిడ్జిల్ పోలీసులను ఆశ్రయించింది. మిడ్జిల్ మండలంలోని వెలుగొమ్ములకు చెందిన శ్రీకాంత్, నల్లగొండ జిల్లా పోచమ్మపల్లికి చెందిన శిరీష రెండేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరి కులాలు వేరు కావడంతో పెళ్లికి పెద్దలు ఒప్పుకోరని ఈనెల 7వ తేదీన జడ్చర్లలోని శివాలయంలో వివాహం చేసుకున్నారు. పెద్దల నుంచి రక్షణ కల్పించాలని పోలీసులను గురువారం ఆశ్రయించారు. ఇద్దరు మేజర్లు కావడంతో పోలీసులు ఇరు కుటుంబ సభ్యులకు న